# పంపిణీ సిద్ధాంతం

1. ఉత్పత్తి చేసిన వస్తువుల మొత్తం విలువను నాలుగు ఉత్పత్తి కారకాల మధ్య వాటి ఆదాయాలుగా పంపిణీ చేసేది?

జ. పంపిణీ

2. ఆదాయం లేదా వస్తువుల విలువ ఏ విధంగా పంపిణీ చేస్తారో చర్చించేది?

జ. పంపిణీ సిద్ధాంతం

3. పంపిణీ సిద్ధాంతానికి మరో పేరు?

జ. ఉత్పత్తి కారకాల ధర నిర్ణయ సిద్ధాంతం

4. పంపిణీ ఎన్ని రకాలుగా విభజించొచ్చు?

జ. రెండు రకాలు

5. వ్యక్తులకు, వారి వ్యక్తిగత ఆదాయాలకు సంబంధించింది?

జ. వైయక్తిక పంపిణీ

6. జాతీయాదాయం వ్యక్తుల మధ్య సక్రమంగా పంపిణీ కాకపోతే ఆదాయ సంపదల్లో వచ్చేవి?

జ. అసమానతలు

7. ఆర్థిక అసమానతలకు దారితీసే కారణాలను దేని ద్వారా తెలుసుకోవచ్చు?

జ. వైయక్తిక ఆదాయ పంపిణీ సిద్ధాంత విశ్లేషణ

8. విధి నిర్వహణ దృష్ట్యా దేనికి సంబంధించింది?

జ. ఉత్పత్తి కారకాల ధర

9. సంప్రదాయ ఆర్థికవేత్తల అభిప్రాయం ప్రకారం లాభం రేటుకు, వేతన రేటుకు మధ్య సంబంధం?

జ. విలోమ సంబంధం

10. ఉత్పత్తి కారకాల సాపేక్ష ధరలను గురించి వివరించేది?

జ. సూక్ష్మ పంపిణీ

11. ఉత్పత్తి కారకాలకు ధర ఏ విధంగా నిర్ణయిస్తారో తెలియజేసేది?

జ. సూక్ష్మపంపిణీ

12. జాతీయాదాయంలో ఉత్పత్తి కారకాలకు సమిష్టిగా వచ్చే ప్రతిఫలాలను గురించి తెలియజేసేది?

జ. స్థూల పంపిణీ

13. ఉపాంత ఉత్పాదకత పంపిణీ సిద్ధాంతం ప్రకారం పంపిణీ, ఉత్పత్తి కారకాల విధి నిర్వహణతో?

జ. ముడి పడి ఉంటుంది

14. భూమి, శ్రమ, మూలధనం, వ్యవస్థాపనలు దేనికి ప్రతిఫలంగా ఆదాయాలు పొందుతాయి?

జ. విధి నిర్వహణ

15. ఉత్పత్తి కారకంగా భూమి అందించే సేవలకు లభించే ప్రతిఫలం?

జ. భాటకం

16. భూమికున్న సహజమైన, నశింపలేని శక్తులను ఉపయోగించుకున్నందుకు రైతు తన పంటలో భూస్వామికి చెల్లించే భాగం?

జ. భాటకం

17. శ్రామికుని సేవలకు ఒప్పందం ప్రకారం, యజమాని ప్రతిఫలంగా ఇచ్చే మొత్తం ద్రవ్యం?

జ. వేతనం

18. వేతనాలు ఎన్ని రకాలు?

జ. నాలుగు

19. ద్రవ్యత్వాభిరుచి విడనాడినందుకు రుణ గ్రహీత రుణదాతకు చెల్లించే ప్రతిఫలం వడ్డీ అని అభిప్రాయపడింది?

జ. కీన్స్

20. రుణ గ్రహీత నుంచి రుణదాత పొందే మొత్తం వడ్డీయే?

జ. స్థూల వడ్డీ

21. మూలధనం సేవలకిచ్చే ప్రతిఫలం?

జ. నికరవడ్డీ

22. మొత్తం రాబడి నుంచి వ్యయాన్ని తీసివేస్తే వచ్చేది?

జ. స్థూల లాభం

23. వ్యవస్థాపకుని సేవకు లభించే ప్రతిఫలం?

జ. నికరలాభం

24. ఉత్పత్తిలో అనిశ్చితత్వం భరించినందుకు వ్యవస్థాపనకు వచ్చే ప్రతిఫలం లాభమని అభిప్రాయపడింది?

జ. ప్రొఫెసర్ నైట్

25. భాటక సిద్ధాంతం ప్రతిపాదించినవారు?

జ. డేవిడ్ రికార్డో

26. భాటకం లేని భూమిని ఏమంటారు?

జ. ఉపాంత భూమి

27. భూసారంలోని వైవిధ్యం వల్ల ఏర్పడేది?

జ. భాటకం

28. వ్యవస్థాపకుని సామర్థ్యానికి చెల్లించే ప్రతిఫలాన్ని లాభం అని నిర్వచించింది?

జ. వాకర్ (Vaakar)

29. ద్రవ్య రూపంలో ఇచ్చిన వేతనం కొనుగోలు శక్తినే ఏమంటారు?

జ. వాస్తవిక వేతనం

30. శ్రామికుని జీవన ప్రమాణ స్థాయిని నిర్ణయించేది?

జ. వాస్తవిక వేతనం

31. నికర వడ్డీకి ఉదాహరణ?

జ. ప్రభుత్వ బాండ్లు

32. ద్రవ్యం కొనుగోలు శక్తికి వాస్తవిక వేతనానికి మధ్య సంబంధం?

జ. అనులోమ సంబంధం

33. ధరల స్థాయికి, వాస్తవిక వేతనానికి మధ్య సంబంధం?

జ. విలోమ సంబంధం

34. కృత్రిమ భాటకంకు మరోపేరు?

జ. తాత్కాలిక భాటకం

35. కృత్రిమ భాటకం అనే భావనను ప్రవేశపెట్టినవారు?

జ. మార్షల్

36. ద్రవ్యం కొనుగోలు శక్తి తగ్గినప్పుడు శ్రామికుల వాస్తవిక వేతనం?

జ. తగ్గుతుంది

SAKSHI

37. భారతదేశంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ?

జ. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ

38. నిత్యావసర సరుకుల ధరలు, సేవలు వినియోగదారులకు, ఉద్యోగులకు అందుబాటులో ఉండేది?

జ. సమాజ శ్రేయస్సు కోసం

39. ప్రధాన ఉత్పత్తి రంగాల్లో పెద్ద సంఖ్యలో ప్రైవేటు వాణిజ్య సంస్థలుండడం ఏ ఆర్థిక వ్యవస్థ లక్షణం?

జ. పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ

40. పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థకు ఉదాహరణ?

జ. పశ్చిమ యూరప్, ఉత్తర అమెరికాలు

41. సామ్యవాద ఆర్థిక వ్యవస్థలు ఇటీవలి కాలంలో ఏ వ్యవస్థవైపు మరలుతున్నాయి?

జ. మార్కెట్ వ్యవస్థ

42. సామ్యవాద ఆర్థిక వ్యవస్థలో వస్తువుల ఉత్పత్తి సరఫరాలను, సేవలను ఎవరు నిర్వహిస్తారు?

జ. ప్రభుత్వ రంగ సంస్థలు

43. సామ్యవాద ఆర్థిక వ్యవస్థకు ఉదాహరణ?

జ. చైనా, తూర్పు యూరప్ దేశాలు

44. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థలను ఏమంటారు?

జ. ప్రభుత్వ రంగం

45. షేర్‌హోల్డర్ల ఆధీనంలోని సంస్థలను ఏమంటారు?

జ. ప్రైవేటు రంగం

46. భారత ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల కోసం ఏ రంగాన్ని నియంత్రిస్తూ, క్రమబద్ధం చేస్తుంది?

జ. ప్రైవేటు రంగం

47. బ్యాంకులు, బీమా(ఇన్సూరెన్స్), ముఖ్యమైన పరిశ్రమలు ఏ రంగంలోకి వస్తాయి?

జ. ప్రభుత్వ రంగం

48. ఉత్పత్తి సాధనాల మీద ప్రభుత్వ యాజమాన్యం, కేంద్రీకృత ప్రణాళిక ఏ వ్యవస్థలో ఉంటాయి?

జ. సామ్యవాద ఆర్థిక వ్యవస్థ

49. ఏ ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి సాధనాల మీద అటు ప్రభుత్వానికీ, ఇటు ప్రైవేటు వ్యక్తులకూ యాజమాన్యం ఉంటుంది?

జ. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ

50. పెట్టుబడిదారీ విధానంలో వేటి యాజమాన్యం ప్రైవేటు వ్యక్తుల చేతిలో ఉంటుంది?

జ. ఉత్పత్తి సాధనాలు